www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY




16

పెద్దపల్లి

సోమవారం ▪ 28-8-2017



ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి పెరిగిన నీటి మట్టం



145.50 లెవల్ వరకు చేరిన నీరు

ఎల్లంపల్లికి పెరుగుతున్న

వరద ప్రవాహం

● ఇన్‌ఫ్లో 1600క్యూసెక్కులు

- అంతర్గాం 16



ఘటన స్థలం వద్ద గుమిగూడిన జనం

'రియల్' మర్డర్.



హత్యకు గురైన బుగ్గల శ్రీనివాస్

గోదావరిఖనిలో జరిగిన హత్య కలకలం రేపుతోంది. ఆదివారం ఉదయం ఆటోలో వచ్చిన ఆరుగురు అగంతకులు ఉదయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న అరుకోళ్ల శ్రీనివాస్‌ను దారుణంగా హత్య చేశారు. మంచిర్యాలకు సంబంధించిన ఒక భూవివాదంలో తలదూర్చడం వల్లే హత్యకు దారితీసినట్టు తెలుస్తోంది. ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఒక వ్యక్తి మంచిర్యాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడని, గోదావరిఖనిలో ఒకరి వద్ద డబ్బులు తీసుకొని చెల్లించే విషయంలో వివాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ సెటిల్‌మెంట్ వ్యవహారమే హత్యకు కారణంగా భావిస్తున్నారు. కోల్‌బెల్ట్‌లో భూవివాదాలు హత్యలు, దాడుల సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

- గోదావరిఖని

వివరాలు 2, 3

- 'అరుకోళ్ల' హత్యతో కలకలం ● ప్రాణం తీసిన సెటిల్‌మెంట్లు
- నేరస్థులకు అడ్డాగా మారుతున్న కోల్‌బెల్ట్
- భూ వివాదాలు, ఫైనాన్స్ సెటిల్‌మెంట్లు



హత్యకు గురైన శ్రీనివాస్ ఫైల్



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ అపూర్వరావు,



విచారణ జరుపుతున్న సీపీ

సుదీర్ఘ పోరాటంతోనే

ఏకీకృత సర్వీస్ రూల్స్

- కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డిటెన్షన్ విధానాన్ని సమర్థిస్తాం
- సీసీఈ విధానాన్ని రద్దు చేయాలి
- పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్న కేశవరెడ్డి

7

- పెద్దపల్లి కల్చరల్



మాట్లాడుతున్న చెన్న కేశవరెడ్డి



గెలుపే లక్ష్యంగా..

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలను విజయం సాధించడాన్ని టీఆర్ఎస్, టీబీజీకేఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నాలుగు రోజుల క్రితం టీబీజీకేఎస్ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీకవిత ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కోల్‌బెల్ట్ ప్రాంత టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, టీబీజీకేఎస్ నాయకులతో రెండో విడత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మూడు గంటల పాటు కొనసాగినట్లు తెలుస్తోంది. ఎన్నికలను సీరియస్‌గా తీసుకొని పని చేయాలని, వారం రోజులకోసారి సమష్టిగా పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకు వెళ్లాలని ఆమె పేర్కొన్నట్టు తెలిసింది.

- గోదావరిఖని

వివరాలు 10లో

- సింగరేణి ఎన్నికలపై ఎంపీ కవిత సమీక్ష
- హాజరైన కోల్‌బెల్ట్ టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు
- నలుగురు ఎంపీలు, పది మంది ఎమ్మెల్యేలతో చర్చలు

నేటి నుంచి సుల్తానాబాద్‌లో డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు

సుల్తానాబాద్ : సుల్తానాబాద్‌లో డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు సుల్తానాబాద్ డివిజన్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పంజాల కొమురయ్య తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ఎలిగేడు, జూలపల్లి మండలాల జట్లు పాల్గొంటాయన్నారు. క్రీడాకారులకు భోజన సదుపాయంతోపాటు బహుమతులు ఉంటాయన్నారు. క్రీడాకారులు ఎలిజిబిలిటీ ఫారంతో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కాగా ఈ నెల 29న వాలీబాల్ క్రీడలు అండర్-14, 17 బాలుర, బాలికలకు ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో ఉంటాయన్నారు. అలాగే 30న అథ్లెటిక్స్ సెయింట్ మేరీస్ స్కూల్, 31న ఖోఖో విజ్ఞాన్ హైస్కూల్, సెప్టెంబర్ 1న కబడ్డీ పోటీలు కేరళ మాడల్ స్కూల్‌లో ఉంటాయని పేర్కొన్నారు. క్రీడాకారులు, పీఈటీలు సకాలంలో వచ్చి క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి అంతటి శంకరయ్య, పీఈటీల సంఘం డివిజన్ అధ్యక్షుడు బాలసాని రాజ్‌కుమార్, పీఈటీలు కృష్ణవేణి, దాసరి రమేష్ పాల్గొన్నారు.

మార్కండేయ కాలనీలో కార్డన్ సర్చ్



పత్రాలు పరిశీలిస్తున్న ఎస్‌ఐ రాజు

సుల్తానాబాద్ : మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో ఎస్‌ఐ రాజు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహనాలు తనిఖీలు చేశారు. పేపర్లు లేని ద్విచక్రవాహనాలను అదుపులోకి తీసుకున్నారు. వాహన రిజిస్ట్రేషన్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రాజు మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ కాలనీలోకి అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు తెలపాలని సూచించారు. తనిఖీల్లో మరో ఎస్‌ఐ దేవేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

‘రియల్’ మర్డర్

- ‘అరుకోళ్ల’ హత్యతో కలకలం
- ప్రాణం తీసిన సెటిల్‌మెంట్లు
- నేరస్థులకు అడ్డగా మారుతున్న కోల్‌బెల్ట్

గోదావరిఖని : అరుకోళ్ల శ్రీనివాస్ హత్యతో గోదావరిఖనిలో కలకలం మొదలైంది. ఆదివారం ఉదయం ఆటోలో వచ్చిన ఆరుగురు అగంతకులు ఉదయ్‌నగర్‌లోని శ్రీను నివాసంలోనే అతన్ని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన గోదావరిఖనితో పాటు కోల్‌బెల్ట్‌లో సంచలనానికి దారితీసింది. భూవివాదంలో సెటిల్‌మెంటే ఈ హత్యకు కారణంగా భావిస్తున్నారు. ఒక రియల్ ఎస్టేట్ పంచాయితీలో సెటిల్‌మెంట్ వ్యవహారమే ఈ హత్యకు కారణంగా భావిస్తున్నారు. కాగా గోదావరిఖని ప్రాంతంలో ఈ హత్యతో ఈ ప్రాంత నేర సామ్రాజ్యం చాపకింద నీరులా మళ్లీ విస్తరిస్తుందనే సంకేతాలిస్తుంది. కొంత కాలంగా కోల్‌బెల్ట్ నేరస్థులకు అడ్డగా మారింది. రౌడీ షీటర్లు రాజకీయ నేతల పంచన చేరి సెటిల్‌మెంట్లలో మునిగి తేలుతున్నారు. భూవివాదాలు, ఠాణాల సెటిల్‌మెంట్‌లలో తలదూర్చుతున్నట్టు ఆరోపణలున్నాయి. గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లి వంటి ప్రాంతాల్లో నేరస్థులు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

ఖాకీల అండతో ఎదిగి.. సెటిల్‌మెంట్లలో హతం...

గోదావరిఖనిలో అరుకోళ్ల శ్రీనివాస్ అలియాస్ బుగ్గల శ్రీనివాస్ ప్రస్థానంలో అనేక కోణాలున్నాయి. పాత్రికేయుడిగా పని చేసిన శ్రీనివాస్‌ను ఆ వ్యవస్థతో ఉన్న సంబంధాలతో పోలీసులు తమ అవసరాలకు అనువుగా మార్చుకున్నారు. ఖాకీల అండతో పలు కార్యకలాపాల్లో పాల్గొన్నట్టు ఆరోపణలు కూడా వచ్చాయి. నక్సల్స్ గ్రూపులకు టార్గెట్‌గా మారాడు. ఒక సికాస నాయకుని ఎన్‌కౌంటర్ తరువాత అతనికి తుపాకి లైసెన్స్ కూడా పోలీసులు ఇచ్చారు. గోదావరిఖనిలో పని చేసిన కొందరు పోలీసు అధికారులు తమ అవసరాలకు శ్రీను వినియోగించుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. పోలీసులతో ఉన్న సంబంధాలతో శ్రీను ప్రైవేట్ పంచాయతీలు, సెటిల్‌మెంట్‌లకు పాల్పడినట్టు ప్రచారం జరిగింది. పుట్టశారద, అంతర్గాం సర్పంచ్ చింతల ప్రశాంత్ హత్య కేసుల్లో శ్రీను నిందితుడిగా ఉన్నారు. కానిస్టేబుల్ రమేష్ హత్య కేసులో శ్రీను ప్రధాన నిందితుడు. ఈ కేసులో శ్రీనుతో దగ్గరి సంబంధాలు ఉన్నారనే ఆరోపణలపై పోలీసు అధికారులు రాజేంద్రప్రసాద్, విద్యాసాగర్‌లపై సైతం కేసు నమోదు అయ్యింది. ఈ కేసుల తరువాత శ్రీను కొంత కాలం ఎలాంటి వివాదాలకు పోకుండా ఉన్నాడు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నట్లు ప్రచారం జరిగింది. ఈ తరుణంలో మళ్లీ సెటిల్‌మెంట్ల వివాదాలు, హత్య కలకలం రేపుతుంది.

చర్చనీయాంశం అవుతున్న రౌడీల హత్యలు... శిక్షలు

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రౌడీయిజం పోలీసుశాఖకు తలనొప్పిగా మారింది. టీనేజ్‌లోనే నేరవ్యవస్థవైపు ఆకర్షితులై పలువురు జీవితాలు నాశనం చేసుకున్న ఘటనలు చర్చనీయాంశం అవుతున్నాయి. 16 నుంచి 20సంవత్సరాల లోపు యువకులు చదువులు మానేసి నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. గోదావరిఖని తిలక్‌నగర్, సిక్ హాస్పిటల్ ఏరియా, పవర్‌హౌస్‌కాలనీ, చంద్రబాబుకాలనీ, హనుమాన్ నగర్ వంటి ప్రాంతాల్లో రౌడీయిజం ప్రభావం ఉంది. సుమారు ఏడేళ్ల క్రితం ప్రేమ వ్యవహారంలో స్థానిక పవర్‌హౌస్‌కాలనీకి చెందిన కట్టెకోల సుధీర్, అతని స్నేహితులు కరీంనగర్‌లో తన ప్రియురాలు తండ్రి రాంచందర్, అతని కుమారున్ని దారుణంగా హత్య చేశారు. ఈ విషయమై వీరిపై రౌడీషీట్ కూడా నమోదు అయ్యింది. అనంతర పరిణామాల్లో ఇదే గ్యాంగుకు చెందిన పిడుగు సతీష్‌ను గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ వద్ద దారుణంగా హత్య చేశారు. ఈ కేసులో నీలపు వంశీతో పాటు మరో ఐదుగురు రౌడీ షీట్లకు యావజ్జీవ శిక్ష పడింది. వీరు ప్రస్తుతం జైళ్లో ఉన్నారు. ఈ ముఠాలోని ప్రధాన నిందితుడు కట్టెకోల సుధీర్ పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. ఈ రౌడీ వివాదాల్లో స్థానిక ఐబీకాలనీలో సన్నీ యువకుడు కూడా దారుణ హత్యకు గురయ్యాడు. నీలపు వంశీ, దాసరి చందుల మధ్య వివాదాలతో ఈ హత్య జరిగింది. ప్రస్తుతం నీలపు వంశీ యావజ్జీవ శిక్ష అనుభవిస్తుండగా దాసరి చందు ప్రస్తుతం జైళ్లో ఉన్నాడు. ఎన్‌టీపీసీలో జరిగిన మేకల శ్రావణ్ హత్యలో కూడా రౌడీ షీటర్ల ప్రమేయం చర్చనీయాంశం అయ్యింది. కొంతకాలంగా రౌడీషీటర్ల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టినట్టు కనిపించినా అంతర్గతంగా వారు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని పోలీసులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బుగ్గల శ్రీను హత్య పోలీసు వర్గాల్లో కలకలాన్ని రేపింది.

ప్రాణాల మీదికి తెస్తున్న భూ వివాదాలు

కోల్‌బెల్ట్‌లో భూవివాదాలతో హత్యలు, దాడులు వంటి ఘటనలే చోటు చేసుకుంటున్నాయి. కొన్నినెలల క్రితం గోదావరిఖనికి చెందిన కాంగ్రెస్ నాయకుడు దార వీరస్వామి భూవివాదంలోనే హత్యకు గురయ్యాడు. అనంత రం పలుచోట్ల భూ వివాదాల విషయమై దాడులు జరిగాయి. యైటింక్లయిన్ ప్రాంతంలో మాజీ కౌన్సిలర్‌పై హత్యాయత్నం జరిగింది. ఇప్పుడు అరుకోళ్ల శ్రీనివాస్ హత్యకు గురయ్యాడు. మొ త్తంగా భూ వివాదాలు హత్యలకు దారి తీస్తున్నాయి.

ఆయకట్టు చివరి భూములకు నీరందిస్తాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్: చివరి ఆయకట్టు భూములకు నీరందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నకలువల వద్ద జేసీబీతో కాల్వలను, వాటి ఒడ్లను శుభ్రం చేయడానికి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీ-86, డీ83 ప్రధాన కాలువలు, ఉపకాలువలు అన్ని కలిపి 340 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించాయని, వాటిని చుట్టుపక్కల పెరిగిన తుమ్మచెట్లు, పిచ్చిమొక్కలను తీసి, ఒడ్లను చదును చేయడం జరుగుతుందన్నారు. అలాగే రైతులు పొలాలకు వెళ్లేందుకు దారిని శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. దీంతో రైతులు ఎరువులు తమ పొలాల వద్దకే తీసుకుపోవడం సులువుగా ఉంటుందన్నారు. కాల్వ గట్టులపై మొక్కలు కూడా నాటడం జరుగుతుందన్నారు. రైతులకు అన్ని విధాలుగా లాభం చేకూర్చేలా ప్రభుత్వం అన్ని పనులు చేస్తుందన్నారు. ఆయన వెంట పలువురు మండల టీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్‌ఎంపీలు ప్రాథమిక సేవలందించాలి

జూలపల్లి : గ్రామాల్లో పనిచేస్తున్న ఆర్‌ఎంపీలు, పీఎంపీలు వారి పరిధిలోనే సేవలందించాలని ఎస్‌ఐ దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక సేవలు మాత్రమే అందించి పూర్తిస్థాయి వైద్యం కోసం రోగులను ఉన్నత శ్రేణి డాక్టర్ల వద్దకు పంపించాలని సూచించారు. కాసులకు కక్కుర్తి పడి తెలియని వైద్యం చేయరాదన్నారు. కరీంనగర్ వాసుదేవ ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యం బారినపడినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. సమావేశంలో పీఎంపీ, ఆర్‌ఎంపీల మండల అధ్యక్షుడు చిగురు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచం మహేశ్, అశోక్, సత్యం, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ దేవేందర్

అ‘పూర్వ’ సమ్మేళనం

జూలపల్లి : మండలంలోని వడుకాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో విద్యానభ్యసించిన పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం పెద్దాపూర్ గ్రామశివారులోగల యోగానంద లక్ష్మినృసింహస్వామి ఆలయ సన్నిధిలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులంతా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఆనందంతో పరవశించిపోయారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో అందరూ కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రేం, సంపత్, షబీబ్, సతీష్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పెద్దసంఖ్యలో పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న స్నేహితులు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

● శంషాబాద్ విమానాశ్రయం నుంచి గన్నేరువరం వస్తుండగా ఘటన ● మరో ఇద్దరికి తీవ్రగాయాలు

గన్నేరువరం: కొండపాక శివారు మల్లన్న గుట్ట సమీపంలోని రాజీవ్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గన్నేరువరానికి చెందిన బత్తిని శేఖర్(23) సౌదీలో ఉండి, ఆదివారం స్వగ్రామానికి తిరిగివస్తున్నాడు. శేఖర్‌ను శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆదివారం తెల్లవారుజామున గన్నేరువరానికే చెందిన కూన సంతోష్(27)కారులో తీసుకుని తండ్రి సమ్మయ్య, అన్నయ్య రమేశ్(28)లు బయలుదేరారు. వారితో సంతోష్ స్నేహితుడైన చొక్కారావుపేటకు చెందిన మహంకాళి అనిల్(28) కూడా ఉన్నాడు. అయితే కొండపాక శివారులో చేరుకున్నారు. అక్కడ ఇనుప చువ్వల లోడుతో ఆగి ఉన్న ట్రాయిలర్‌కు కారు ఢీ కొట్టి లారీ కిందకు దూసుకెళ్లింది. లారీని వెనుకనుంచి ఢీకొట్టగా కారు ముందు సీటులో కూర్చున్న అనిల్, వెనుక సీటులో కూర్చున్న రమేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ సంతోష్, శేఖర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ఇరుక్కుపోయిన వారిని 108 అంబులెన్స్ సిబ్బంది, కుకునూర్‌పల్లి పోలీసులు, టోల్‌గేట్ సిబ్బంది బయటకు తీశారు. గాయపడిన వారిని సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు.




కారులో మృతదేహాలు , రమేశ్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

మరణంలోనూ వీడని స్నేహం

కారులో వెళ్లిన మాంకాళి అనిల్, బత్తిని రమేశ్, కూన సంతోష్‌లు ప్రాణ స్నేహితులు. మృతిచెందిన బత్తిని రాయమల్లు ఏడాదిన్నర క్రితం కొత్తపల్లికి చెందిన సరితతో వివాహం జరిగింది. మృతుడు బత్తిని రాయమల్లు ఒడ్డెర పని చేసుకుంటూ బండలు జీవనోపాధి పొందుతుండగా సౌదీ నుంచి వచ్చిన తమ్ముడు బత్తిని రాజశేఖర్(23) గన్నేరువరంకు తన స్నేహితులు కూన సంతోష్, మాంకాళి అనిల్‌తో కలిసి కారులో వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది.

మృతుడు మాంకాళి అనిల్ చొక్కారావుపల్లి గ్రామానికి చెందిన మాంకాళి మల్లయ్య, మల్లవ్వ పెద్దకుమారుడు. అనిల్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. చొక్కారావుపల్లి గ్రామంలో విషాదం నెలకొంది.

ఆరుగురి పేకాట రాయుళ్ల అరెస్టు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని జ్యోతినగర్‌లో ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆదివారం జ్యోతినగర్‌లోని ఇంటిపై దాడి చేయగా ఆరుగురు పట్టుబడ్డారు.

ఇందులో కొలాడి బాలకిషన్‌రావు, అయిల్నేని రామారావు, చెన్నమనేని రాంమోహన్, శివప్రసాద్, జువ్వాడి రవీందర్‌రావు, జువ్వాడి వెంకట్‌రావులు ఉన్నారు. పట్టుబడిన ఆరుగురి వద్ద నుంచి 39,660 రూపాయల నగదు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రెండవ ఠాణా పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జగిత్యాలలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు



బాస్కెట్ బాల్ అడుతున్న విద్యార్థులు

జగిత్యాల అర్బన్ : జగిత్యాలలో సెప్టెంబర్ 9,10 తేదిల్లో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ మేరకు బాస్కెట్ బాల్ అసోషియేషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ బాలబాలికల జట్లను ఆదివారం ఎంపిక నిర్వహించినట్లు బాస్కెట్ బాల్ అసోషియేషన్ జిల్లా కార్యదర్శి బి.ఆనంతరెడ్డి తెలిపారు. ఇందులో మొత్తం 46 మంది బాలురు, 30 మంది బాలికలు పాల్గొనగా, ఇందులోంచి బాలబాలికల విభాగాల్లో 12 మంది , నలుగురు స్టాండ్‌బై కోసం చొప్పున మొత్తం 16 మంది క్రీడాకారులను వేరు వేరుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, పీడీలు పి.విశ్వప్రసాద్, జి.నిరంజన్, కె.రవికుమార్, జి.శ్రీధర్‌రావు, పి.కృష్ణప్రసాద్, అజయ్, ప్రేమ్, సాగర్, వేణు, సుధాకర్, ప్రశాంత్, సామంత్, సతీష్, సుమిత్ సామ్రాట్, మంగ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో రౌడీ షీటర్ దారుణ హత్య

● ఇంట్లో నరికి చంపిన దుండగులు ● భూవివాదంలో తలదూర్చడమే కారణమా?



మృతుడి భార్య నుంచి వివరాలు సేకరిస్తున్న సీఐ



హత్యకు గురైన బుగ్గల శ్రీనివాస్

గోదావరిఖని: గోదావరిఖని ఉదయ్‌నగర్‌లో ఆదివారం ఉదయం రౌడీషీటర్ అరుకొల్ల శ్రీనివాస్ అలియాస్ బుగ్గల శ్రీనివాస్(45) దారుణ హత్యకు గురయ్యాడు. దుండగులు ఇంట్లోకి చొరబడి కత్తులతో నరికి చంపారు. అడ్డువచ్చిన అతని భార్య అంజలిపై సైతం దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఆమె చేతికి తీవ్ర గాయమైంది. ఘటనకు సంబంధించి మృతుడి భార్య అంజలి తెలిపిన వివరాలు...

అరుకోళ్ల శ్రీనివాస్ కుటుంబం కొంత కాలంగా ఉదయ్‌నగర్‌లోని సింగరేణి క్వార్టర్‌లో నివాసముంటుంది. ఆదివారం ఉదయం శ్రీనివాస్, అతని భార్య మాట్లాడుకుంటుండగా పాత నేరస్థుడు పెద్ది రవిశంకర్ లోనికి వచ్చి శ్రీనివాస్‌ను పలుకరించాడు. అతడు కనబడకుండా కత్తిపెట్టుకోవడం గమనించిన శ్రీనివాస్ భార్య అంజలి అతన్ని అడ్డుకుంది. దీంతో అతడు మొదట ఆమెపై దాడి చేశాడు. ఆమె భయంతో పరుగులు తీసింది. వెంటనే శ్రీనివాస్‌పై దాడి చేశాడు. బయట ఉన్న మరో ఐదుగురు వ్యక్తులు లోనికి చొరబడి శ్రీనివాస్ తల, మెడను నరికారు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం ఆటోలో పరారయ్యారు. నిత్యం రద్దీగా ఉండే ఉదయ్‌నగర్ ప్రధానరహదారి పక్కనే ఉన్న క్వార్టర్‌లోనే ఈ ఘటన చోటు చేసుకున్నది. అంజలి అరుపులతో జనం పెద్ద ఎత్తున పోగయ్యారు. రామగుండం సీపీ విక్రమ్‌జీత్‌దుగ్గల్, డీసీపీ విజేందర్‌రెడ్డి, ఏసీపీ అపూర్వరావు, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

బుగ్గల శ్రీనివాస్ పలు హత్య కేసుల్లో నిందితుడు

మృతుడు బుగ్గల శ్రీనివాస్ గోదావరిఖని ప్రాంతాల్లో జరిగిన పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్నారు. సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ ఎర్రగోళ్ల రమేష్ హత్య కేసులో ప్రధాన నిందితుడు. ఈ కేసులో శ్రీనుకు సహకరించారని పోలీసు అధికారులైన రాజేంద్రప్రసాద్, విద్యాసాగర్‌లపై కూడా సీబీసీఐడీ కేసులు నమోదు చేసింది. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉంది. ఇదే కాకుండా గంగానగర్‌లో జరిగిన అంతర్గాం సర్పంచ్ చింతల ప్రశాంత్, జీఎం కాలనీలోని జరిగిన పుట్ట శారద హత్య కేసుల్లో కూడా నిందితుడిగా ఉన్నారు. కానిస్టేబుల్ రమేష్ మరణంపై విచారణ జరిపిన పోలీస్ ప్రత్యేక బృందం చింతల ప్రశాంత్, పుట్ట శారద హత్య కేసుల్లో కూడా శ్రీనివాస్ ప్రమేయం ఉన్నట్టు గుర్తించింది. ఆ కేసుల్లో నిందితుడిగా చేర్చారు. అనంతరం అతనిపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచారు.

భూ వివాదాల్లో జోక్యమే హత్యకు కారణమా...

బుగ్గల శ్రీనివాస్ ఒక దినపత్రికలో పాత్రికేయుడిగా పని చేస్తున్నాడు. పలువివాదాల సెటిల్‌మెంట్లలో తలదూర్చినట్టు ప్రచారం జరుగుతుంది. మంచిర్యాలకు సంబంధించి ఒక భూవివాదంలో తలదూర్చడం వల్లే హత్యకు దారితీసినట్టు తెలుస్తున్నది. స్థానిక ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఒక వ్యక్తి మంచిర్యాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడని, గోదావరిఖనిలో ఒక వ్యక్తి వద్ద డబ్బులు తీసుకుని తిరిగి చెల్లించే విషయంలో వివాదం చోటు చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఈ వివాదంలో జోక్యం చేసుకున్న బుగ్గల శ్రీనివాస్ పలుమార్లు చర్చించినట్టు తెలుస్తున్నది. ఈ విషయంలో విభేదించిన ప్రశాంత్‌నగర్‌కు చెందిన వ్యక్తితో పాటు మరికొందరు బుగ్గల శ్రీనివాస్ హత్యకు పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అతని భార్య అంజలి ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు పెద్ది రవిశంకర్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

గంగాధర : గంగాధర మండల కేంద్రంలో శనివారం రాత్రి తాపీ మేస్త్రీ పని చేసే రాజ్‌కుమార్ (45) అనే వ్యక్తి క్రిమిసంహార మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్సై స్వరూప్ రాజ్ చెప్పారు. కుటుంబ కలహాలు తాళలేక ఈ అఘాయిత్యానికి పాల్పడినట్టు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఒక కూమార్తె ఉన్నారని ఎస్సై వివరించారు.

పచ్చునూర్‌లో పేకాటరాయుళ్ళ అరెస్టు

మానకొండూర్: మండలంలోని పచ్చునూర్ గ్రామంలో ఆదివారం 9 మందిపేకాటరాయుళ్ళను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పచ్చునూర్‌లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించగా 9 మంది పేకాటరాయుళ్ళతో పాటు రూ. 16325 నగదు, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గుడిలో చొరబడిన ఎలుగుబంటి

సుల్తానాబాద్: మండలంలోని కనుకుల గ్రామపంచాయతీ పరిధిలోని రాములపల్లిలో శ్రీరామాలయంలో శనివారం రాత్రి ఎలుగుబంటి రావడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. గణపతి నవరాత్రులు కావడంతో భక్తులు పూజలు చేస్తుండగా సమీపంలోని గుట్టల నుంచి బల్లూకం గ్రామంలోకి వచ్చి ఆలయంలోని నవగ్రహాల మందిరంలోకి చొరబడింది. యువకులు ధైర్యం చేసి తలుపులు వేసి గడియ పెట్టారు. గ్రామస్థులు పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ రాజు, అటవీశాఖ అధికారులు వచ్చి ఎలుగుబంటిని పట్టుకోవడంతో గ్రామస్థులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



చెట్టును ఢీకొన్న కారు

వేములవాడ టౌన్ : రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్రగాయాలైన సంఘటన వేములవాడ మండలం ఫాజుల్‌నగర్‌లో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌కు చెందిన ఓ కుటుంబం దైవదర్శనానికి ధర్మపురికి వెళ్లి శ్రీ లక్ష్మినృసింహాస్వామి వారిని దర్శించుకుని తిరిగి వేములవాడకు శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వస్తూ ఫాజుల్‌నగర్ గ్రామంలో మూలమలుపు వద్ద ప్రమాదశాత్తు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో భాగ్యలక్ష్మి, వెంకట్, సురేఖలకు వెన్నుముకకు గాయాలు కాగా హన్మాండ్లకు కాలు విరిగి త్రీగాయాలైనట్లు తెలిపారు. స్థానికులు వెంటనే 108కి సమచారం అందించడంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ట్రాక్టర్ ఢీ కొని యువకుడి మృతి

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎరడపల్లి గ్రామ రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన దూడం రాజమౌళి (35) అనే యువకుడు ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో రాజమౌళి రెండు కాళ్లు విరిగిపోవడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. రాజమౌళిని చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆటోలో కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ ఎల్ శ్రీను తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, గుర్తు తెలియని ట్రాక్టర్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

నల్లగొండలో వ్యక్తి ఆత్మహత్య

కొడిమ్యాల: కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామానికి చెందిన కూన కొమురయ్య(49) ఆదివారం సాయంత్రం క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపారు. వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి విషం తాగి మృతి చెందటంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారమందించారు. మృతునికి భార్య భాగ్యలక్ష్మీ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటన స్థలం వద్ద విషం డబ్బ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కారణాలు తెలియరాలేదు.

ఏఈ ఆత్మహత్యకు కారకుడైన ఈఈ పై చర్య తీసుకోవాలి

కళ్యాణ్‌నగర్ : టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దళిత అధికారులపై దాడులు, అణిచివేత పెరిగిపోయాయని, ఏఈ దేవి శ్రీకాంత్ ఆత్మహత్యకు కారకుడైన ఈఈ రఘువీరారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార కుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, పైడీశ్వర్ డిమాండ్ చేశారు. ఉజ్వల భవిష్యత్ కలిగిన శ్రీకాంత్ రఘువీరారెడ్డి వేధింపులు భరించలేకనే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. అడుగడుగునా దళితులను అవమానాలకు గురి చేస్తూ, ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని, అగ్రవర్ణాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వం దేవి శ్రీకాంత్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా గణేష్ నవరాత్రోత్సవాలు



వినాయక మండపంలో పూజలు చేస్తున్న జెడ్‌పీటీసీ



అన్నపూర్ణ కాలనీలో

లక్ష్మీనగర్: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గణేష్ నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో పూజలు, అన్నదానం చేశారు. స్థానిక గాంధీనగర్, హనుమాన్‌నగర్, మారుతినగర్, ఎల్‌బీనగర్, అడ్డగుంటపల్లి, దుర్గానగర్, తిలక్‌నగర్‌లోని మండపాల్లో ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మండపాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. నిమజ్జనానికి కావాల్సిన అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోదాటి తిరుపతి, కార్పొరేటర్లు తోట అనసూర్య, మేరుగు నగేష్, నాయకులు బక్కి కిషన్, రవి, తోట వేణు, శ్రీనివాస్, సీహెచ్ మొగిలి, వీరయ్య, బిక్షపతి, రాచకొండ కోటేశ్వర్లు, అనీల్‌యాదవ్, అంజయ్య, సదానందం పాల్గొన్నారు. అలాగే జీఎం కాలనీలోని జరిగిన అన్నదాన కార్యక్రమానికి గోపు ఐలయ్యయాదవ్, దామెర నర్సయ్య, అంబటి నరేష్‌లు భక్తులకు భోజనం వడ్డించారు. తిలక్‌నగర్‌లో ఫ్రెండ్స్ యూనియన్ వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కాల్వ లింగస్వామి, ఎండీ ముస్తాఫా భక్తులకు భోజనం వడ్డించారు. అడిచెర్ల లావణ్య, శ్రీనివాస్, బత్తుల వెంకన్న నూతి వెంకటదాస్ నాగవెల్లి, చుక్కయ్య పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం కాలనీలోని వినాయక మండపాల వద్ద అన్నదానాలు చేశారు. షిర్కే సాయిమారుతీ నగర్ సిద్ధివినాయక మండపం వద్ద, పోతనకాలనీ పోచమ్మ వీధి గణపతి వద్ద నిర్వాహకులు అన్నదానాలు చేశారు. ఈ కార్యక్రమాలలో గడ్డం తిరుపతి, మల్లేష్, సదాశివరెడ్డి, అనిల్, ఉమారెడ్డి, వనజ, లింగ య్య, సాయి, నారాయణ, రాజేందర్, గణేష్‌లు పాల్గొన్నారు.

జ్యోతినగర్: ఎన్‌టీపీసీ అన్నపూర్ణకాలనీలోని భవానీయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఆదివారం చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో అన్నపూర్ణకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జెడ్‌పీటీసీ సంధ్యారాణి పూజలు చేశారు.



తిలక్‌నగర్‌లో అన్నదానం

నేత్రదాన పక్షోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ: సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌ల్లో నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ నేత్రదాన ఆవశ్యకతను వివరించారు. దేశంలో 13లక్షల మంది కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నారని, మరణానంతరం నేత్రాలను వృధాగా మట్టిలో కలసిపోకుండా నేత్రదానం చేస్తే వారి జీవితాల్లో వెలుగు నింపవచ్చన్నారు. ఈ సందర్భంగా మరణానంతరం తమ నేత్రాలను దానం చేయడానికి 13మంది ఉపాధ్యాయ బృందం అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్‌కు అందజేశారు. వీరిని ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ దేవేందర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులతో పాటు సదాశయ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత



అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: నిరంకుశంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కల్గాలని కోరుతూ ఆదివారం యూత్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రాజెక్టుల కోసం చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ సంబంధిత గ్రామాలకు దూరంగా నిర్వహించడం సరికాదన్నారు. రైతుల పక్షాన నిలిచిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ నాయకులతో సహా రైతులపై కేసులు పెట్టడం అప్రజాస్వామ్యకమని పేర్కొన్నారు. పెద్దపల్లి ఘటనలో పెట్టిన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ప్రశాంత్, అనిల్, శ్రీకాంత్, రాజు, శ్రీను నాయక్, రమేష్, కిషోర్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

గ్రామస్థాయి కమిటీలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్‌రావు

యైటింక్లయిన్‌కాలనీ: మంథని నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో కమిటీలను వేయనున్నట్టు రామగిరి మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు మనోహర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ కమిటీలను వేయడంలో భాగంగా వెంకట్రావ్‌పల్లె యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా బూక్యరాజు, ఉపాధ్యక్షుడిగా ఓంకార్‌లను నియమించినట్టు తెలిపారు.

స్థానిక నాయకుల సహకారంతో వారం లో పూర్తిస్థాయి కమిటీని ప్రకటించనున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటంలో యూత్ కాంగ్రెస్ క్రియాశీలంగా పనిచేస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచ్ చాట్ల సదానందం, శనిగరపు తిరుపతి, విజేందర్‌రెడ్డి, మాషుక్‌రబ్బాని, విజయ్, రమేష్‌లు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కళ్యాణ్‌నగర్: పేద మహిళలకు ప్రభుత్వం దసరా సందర్భంగా పెద్ద కానుక ఇవ్వడాన్ని తెలంగాణ ఆడపడుచులు హరిస్తున్నారని రామగుండం జడ్పీటీసీ కందుల సంధ్యారాణి చెప్పారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం గోదావరిఖనిలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి స్వీట్లుపంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతష్టాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ చీర ల పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదని, రాష్ట్రంలోని పేద మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ కానుకను ఇస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా కోటికిపైగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలను వచ్చే నెల 18, 19, 20తేదీల్లో రేషన్‌షాపుల ద్వా రా వీటిని పంపిణీ చేయనున్నట్టు సంధ్యారాణి చెప్పా రు. 18ఏళ్లు నిండిన పేద మహిళలందరికి వీటిని ఇవ్వనున్నట్టు, పవర్‌లూమ్, హ్యాండ్‌లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు వారు నేసిన చీరలను కొనుగోలు చేసి పంపిణీ చేయడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సుగుణ, అన్నపూర్ణ, శైలజ, వసంత, సునీత, రాజేశ్వరి, టీఆర్ఎస్ నాయకులు కందుల పోషం, దాసరి శ్రీనివాస్, రేణికుంట్ల నరేందర్, పులిపాక సురష్, రవి, ఉదయ్, నాగరాజు, అనీల్‌ప్రసాద్, మహేష్, శ్రీధర్ పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి, మహిళలు

శ్రీనివాస్ మృతిపై పలువురి సంతాపం

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ఉదయ్‌నగర్‌లో ఆదివారం అరుకోళ్ల శ్రీనివాస్ హత్యకు గురి కావడంపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బీజేపీ నాయకుడు కౌశిక హరి, ఏఐటీయూసీ నాయకుడు గట్టయ్య, టీఆర్ఎస్ నాయకుడు కోరుకంటి చందర్, మూల విజయారెడ్డి, పెంట రాజేష్ శ్రీను మృతదేహం వద్ద నివాళులర్పించారు. తోటి పాత్రికేయులు సంతాపం వెలిబుచ్చారు. సీనియర్ పాత్రికేయుడు ఎస్ కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షకార్యదర్శులు ఎం వంశీ, పూదరి కుమార్, కోశాధికారి గాంధీ, విజయ్‌కుమార్, జక్కం సత్యనారాయణ సంతాపం తెలిపారు.

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛ భారత్



స్టేషన్ ఆవరణలో పరిసరాలను శుభ్రం చేస్తున్న సీఐ

కోల్‌సిటీ: గోదావరిఖని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ట్రాఫిక్ సీఐ చిలుకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. మొక్కల చుట్టు టీ గార్డ్సను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణను కూడా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజు, హెడ్ కానిస్టేబుల్ సంజీవ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లు

గోదావరిఖని ఏసీపీ	- 9440795133
గోదావరిఖని వన్‌టౌన్ సీఐ	-9440795110
గోదావరిఖని టుటౌన్ సీఐ	- 9440795120
గోదావరిఖని ట్రాఫిక్ సీఐ	-9440795140

బస్ డిపో అధికారులు

గోదావరిఖని డిపో మేనేజర్	- 959225922
గోదావరిఖని బస్టాండ్	- 08728 -24589

రామగుండం కార్పొరేషన్ అధికారులు

కమిషనర్ జాన్ శామ్‌సన్	9849905878
ఎస్ఈ మల్లికార్జునుడు	8333024762
ఏసీపీ(టౌన్‌ప్లానింగ్) శ్యామ్‌కుమార్	9491054585
ఆడిట్ డైరెక్టర్ చుక్కయ్య	9491054591
మేనేజర్ వెంకటేశ్వర్లు	9491054587

ఆంధ్రజ్యోతి
మంథని
4★
సోమవారం 28 ఆగస్టు 2017
మంథని । ముత్తారం । కమాన్‌పూర్ । రామగిరి

సామాజిక తెలంగాణ సాధనే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

● ప్రజలను మోసం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం ● మాజీ మంత్రి శ్రీధర్‌బాబు




సభలో మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీని సన్మానిస్తున్న మాజీ మంత్రి

కమాన్‌పూర్ : సామాజిక తెలంగాణ సాధనే కాం గ్రెస్ పార్టీ ధ్యేయమని మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని గుండారంలో శనివా రం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం తె లంగాణ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో మోసం చేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తయినా ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. పలు దఫాలుగా రుణమాఫీ చేయడం ద్వారా వడ్డీలు పెరిగాయే తప్ప రైతులకు జరిగిన లాభం లేదన్నారు. దళితులకు మూడేకరాల భూమి ఇస్తానని సర్వేలకే పరిమితమైందని, నిరుపేదలకు నిర్మిస్తామన్న డబుల్‌బెడ్ రూము ఇండ్లు ఇంతవరకు ప్రారంభించలేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వృ ద్ధులకు పింఛన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అన్ని రంగాలలో మంథని అభివృ ద్ధికి కృషి చేశానని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు రంగులు వేసి టీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప ఇంతవర కు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. మంథనిలో 132/11 కేవి సబ్‌స్టేషన్‌కు 13కోట్ల నిధులు మంజూ రు చేసి నిర్మాణం చేపట్టడం జరిగిందని, కమాన్‌పూర్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 2.20 కోట్లతో నూతన భవనం, హార్టికల్చర్, జేఎన్‌టీయు కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మంథని నియోజకవర్గంలోని బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ఎల్లంపెల్లి నుంచి 2 టీఎంసీల నీటి ని గుండారం రిజర్వాయర్ ద్వారా ఎత్తిపోతలను నిర్మిం చి రెండు పంటలకు నీరందించే ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇనగంటి జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అక్బర్‌అలీ, జెడ్పీటీసీ చొప్పరి సదానందం, గోమాస శ్రీనివాస్, బ య్యపు మనోహర్‌రెడ్డి, తోట చంద్రయ్య, కోఆప్షన్ సభ్యుడు రఫీఖ్, రాజేందర్ సులేమాన్‌ఖాన్, చల్లగొండ సంతోష్, తదితరులు ఉన్నారు.

గుండారం మాజీ సర్పంచ్ పిడుగు నర్సయ్యతో పాటు 100 మంది వివిధ పార్టీలనుంచి శనివారం రాత్రి మాజీమంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధునయ్య, పిడుగు శంకర్, రాచకొండ రాయమల్లు, పిడుగు పోచమల్లు, ఆకుల ప్రశాంత్‌లకు కండువాలు కప్పి ఆహ్వానించారు.

జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే అక్బర్ అలీని కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ నాయకులు మజీద్‌ఖాన్, సులేమాన్‌ఖాన్‌ల ఆధ్వర్యంలో మాజీమంత్రి శ్రీధర్ బాబు ఘనంగా సన్మానించారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా కొంరయ్య



ప్రతిజ్ఞ చేస్తున్న కార్యవర్గ సభ్యులు

ముత్తారం: ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా గాదర్ల కొంరయ్యను నియమించినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రతి మండలంలో పీఆర్‌టీయూ బలోపేతం కావాలని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడిగా మద్దెల కొంరయ్య, ఆసోసియేట్ అధ్యక్షుడుగా గుండె కూచయ్య, మహిళ ఉపాధ్యక్షురాలుగా అనుముల రమాదేవి, కార్యదర్శిగా ఆడె పు రవి, మేరుగు రాజు, గోవిందరావు, యేల్పుల రాధిక, నిర్మాలమేరిలను నియమించినట్లు తెలిపారు.

ఆడపడుచులకు అండగా ప్రభుత్వం

ముత్తారం: తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అండగా ఉన్నాడని మండలంలోని అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ మూగ మల్లీశ్వరిరాజగట్టు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ పండుగకు చీరలు అందిస్తున్నారని ఈ ఘనత కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.

వ్యాయామ సామగ్రి ఏర్పాటులో

సింగరేణి నిర్లక్ష్యం

● ఎంపీటీసీ మోల్మూమూరి శ్రీనివాస్



రామగిరి: వ్యాయామ సామగ్రి ఏర్పాటు చేయడంలో సింగరేణి నిర్లక్ష్యంగా వ్యవ హ రిస్తోం ద ని ఎంపీటీసీ మోల్మూమూరి శ్రీనివాస్ ఆరోపించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్.ఆర్ స్టేడియంలో వ్యాయామానికి అవసరమయ్యే సామగ్రి లేక యువకులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రకటించే పోలీస్, ఆర్మీ రిక్రూ మెంట్ దరఖాస్తు చేసుకున్న యువకులకు వ్యాయామం చేసుకొనే పరిస్థితి లేదన్నారు. జిమ్ నిర్మాణం పూర్తయి సంవత్సరం గడుస్తున్నా మెటీరియల్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలిచిందన్నారు. నూతనంగా నిర్మాణం చేపట్టిన జీమ్‌లో వెంటనే పరికరాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు కట్ట సంతోష్, బండారి లక్ష్మణ్, శ్రీనివాస్‌చారిలు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా చంద్రశేఖర్



మంథనిరూరల్: టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర కార్యదర్శిగా మంథనికి చెందిన ఆకుల చంద్రశేఖర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్ నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు లింగం శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. జూలపల్లిలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ సీపీఎస్ ఉద్యోగుల ఉద్యమంలో చు రుకైన పాత్ర పోషించినందుకు రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులకు చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలను సంరక్షించాలి

● జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సుధాకర్‌రావు



మొక్క నాటుతున్న సుధాకర్‌రావు

మంథని: జిల్లాలోని చర్చి, మసీదుల్లో మొక్కలు నాటాలని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ సుధాకర్‌రావు కోరారు. స్థానిక సీయోను ప్రార్థన మందిరంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సుధాకర్‌రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. తమ శాఖ ద్వారా డివిజన్‌కు రెండు వేల మొక్కలను చర్చి, మజీదుల్లో నాటిస్తామన్నారు. కార్యక్రమంలో ఫాస్టర్లు పల్లె మాణిక్యం, వల్లూరి ప్రభాకర్, మంథని నవీన్, దయారాజు, తెలంగాణ క్రిష్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సంఘ పెద్దలు మంథని రణవీర్, ప్రసాద్, ప్రేమ్‌కుమార్, సదానందం, రమేష్, సువార్త, పద్మజ, వసంత, రాజమ్మ, పాల్గొన్నారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా కిష్టస్వామిగౌడ్



మంథనిరూరల్: గౌడ సంఘం మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు కోట రవి ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా తాటికొండ కిష్టస్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా తాటి సమ్మయ్య, పొన్నం మోహన్, ప్రధాన కార్యదర్శిగా మాచీడి రమేష్, సహాయ కార్యదర్శులుగా గట్టు సత్యనారాయణ, ఏగోళపు సమ్మయ్య, పొన్నం మోహన్, కోశాధికారిగా మాచీడి చిన్న సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా కోంద్ర వెంకటరమణ, మాచీడి నరేష్, లింగయ్య, కృష్ణ, సంతోష్‌లను ఎన్నుకున్నారు.

నేడు, రేపు ఎస్‌జీఎఫ్ క్రీడలు

మంథని: ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్-14, 17 విభాగాల్లో క్రీడోత్సవాలను సోమ, మంగళవారాల్లో నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ మండల కమిటీ అధ్యక్షురాలు, ఎంఈవో లక్ష్మీ, కార్యదర్శి దొమ్మటి రవిలు ఆదివారం తెలిపారు. సోమవారం బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీవాల్, అథ్లెటిక్స్, మంగళవారం బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీవాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జోన్ స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు పంపుతామన్నారు.

మండల అధికారుల ఫోన్ నంబర్లు

మంథని	
ఆర్డీవో	7995070705
తహసీల్దార్	7995070741
సీఐ	9440795150
ఎస్ఐ	9440795159
ఎంపీడీవో	9989930744
ఎంఈవో	9490863482
ఈజీఎస్‌ఏపీవో	7095516073
ఐకేపీ ఏపీఎం	9652404942
ఐబీ జేఈ	9959651148
ఆర్టీసీ డీఎం	9959225923
డాక్టర్	9160305534
పీఆర్ ఏఈ	9703608343
ముత్తారం	
తహసీల్దార్	7995070745
ఎంపీడీవో	7095516583
వైద్యాధికారి	8897962423
విద్యాధికారి	8897402224
ఐకేపీ ఎపీఎం	9652404996
ఏపీవో	7095515949
వ్యవసాయ అధికారి	7288894159
ఎస్ఐ	9440795162
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660458
కమాన్‌పూర్	
తహసీల్దార్	7995070737
ఏవో	7288894158
ఎంఈవో	9490126521
ఎస్సై	9440795158
పశువైద్యాధికారి	7330848480
వైద్యాధికారి	9963217732
ఎంపీడీవో	9989930738
రామగిరి	
తహసీల్దార్	9440526344
ఏవో	7013366737
ఏఈ	8333923883
ఏంఈవో	9912232062
ఎస్ఐ	9948533656
ఆర్జీ-3 జీఎం	9491144266
ఏపీఏ జీఎం	9491144295
ఎస్‌వోటూ జీఎం	9491144335

స్కౌట్స్ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తున్న సింగరేణి

● ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం ఎన్నో సంవత్సరాలుగా స్కౌట్ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తుందని ఆర్‌జీ-1 జీఎం విజయపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక బెడెన్ పావెల్ పార్కులో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించనున్న తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ రాష్ట్రపతి అవార్డులు సాధించే దిశగా స్కౌట్స్ అండ్‌గైడ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాస్టర్లు తీసుకోవాలన్నారు. క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, అంకిత భావాలను విద్యార్థి దశ నుంచే అలవరిచే స్కౌట్స్ ఉద్యమంలో అందరు భాగస్వామ్యం అయ్యేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గోదావరిఖని ప్రాంతంలోని అన్నీ విద్యాలయాల్లో స్కౌట్ యూనిట్లు ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు, ఇందులో త్వరలోనే పాఠశాలల యాజమాన్యాలతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. విద్యార్థి దశలోనే రాష్ట్రపతి అవార్డు పొందే అరుదైన అవకాశం స్కౌట్స్ అండ్ గైడ్‌లోనే ఉందన్నారు. ఈ క్యాంపులో ఇల్లందు, కొత్తగూడెం, గోలేటి, శ్రీరాంపూర్ ప్రాంతాలకు చెందిన 52మంది స్కౌట్స్, 10మంది మాస్టర్లు పాల్గొంటున్నారు. ఇన్‌చార్జి డీజీఎం మంచాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సీహెచ్ గంగాధర్, సింగరేణి డిస్ట్రిక్ట్ స్కౌట్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ కేవీ రమణ, తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు లీడర్ కే భాస్కర్, ఆర్‌జీ-1 రోవర్ స్కౌట్ లీడర్ కే రాంచందర్, స్కౌట్ మాస్టర్ పీ సాయి నిరంజన్, సుధాకర్, రవికిరణ్, వేణు, శక్తికుమార్, సాజిత్, ప్రకాష్‌రావు, సుగుణ రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీఎం విజయపాల్‌రెడ్డి


హాజరైన స్కౌట్స్ అండ్ గైడ్స్

హెచ్‌ఎంఎస్‌తోనే కార్మికులకు న్యాయం

గోదావరిఖని: హెచ్‌ఎంఎస్‌తోనే సింగరేణి కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని ఆ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తాము ఒంటరిగా బరిలో దిగుతామని, ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేని యూనియన్ అన్నీ వేళల్లో కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకుల మాటలు నమ్మవద్దని, వారి అక్రమ కలయికతో కార్మికులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మికులకు అండగా ఉండే తమ యూనియన్ ఆదరించి గుర్తింపు సంఘంగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు ప్రతాపరావు, దశరథం, షబ్బీర్ అహ్మద్, కొలిపాక వీరస్వామి, శ్రీనివాస్, గంగారాం, రాజయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మానవతావాదం కోసం పని చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

అంతర్గాం: హిందువులకు అన్నీ రకాల దీవెనలను అందించే దైవంగా కొనియాడుతున్న విఘ్నేశ్వరుని కృప కోసం నిర్వహిస్తున్న గణపతి నవరాత్రులను శాంతి మార్గంలో సంబరంగా జరుపుకోవాలని ఆర్‌టీసీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. ఆదివారం రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. భక్తి భావంతో ప్రతి మనిషి ఉండాలి తప్ప కులమత విభేదాల జోలికి వెళ్లవద్దని, మతమేదైనా మానవతావాదమే లక్ష్యంగా ఉండాలని ఎమ్మెల్యే సత్యనారాయణ అన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పట్టుశాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, నాయకులు శ్యాం, హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్‌అండ్‌పీసీ హెచ్‌ఎంఎస్‌లో చేరికలు

గోదావరిఖని: వివిధ యూనియన్లకు చెందిన సుమారు 40మంది ఎస్‌అండ్‌పీసీ హెచ్‌ఎంఎస్‌లో చేరారు. ఆదివారం సాయంత్రం స్థానిక ప్రధాన చౌరస్తాలో జరిగిన సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, సుంకరి శ్రీనివాస్, గొల్ల కరుణాకర్, రామకృష్ణ, రాజేషం తదితరులకు శాలువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సెక్యూరిటీ సిబ్బందికి క్యాడర్ స్కీమ్ అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సైనికుల్లా సింగరేణి ఆస్తులను కాపాడుతున్న వీరికి ప్రత్యేక పాలసీ అమలు చేయాల్సిన అవసరం ఉందని, అందుకు తాము యాజమాన్యంపై ఒత్తిడితెచ్చి సాధిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు యాదగిరి సత్తయ్య, ప్రతాపరావు, షబ్బీర్ అహ్మద్, ప్రభాకర్, నరేష్, రమేష్, శంకర్ రెడ్డి, వీరస్వామి, శంకరయ్య, గౌహర్‌బేగ్, రాజేషం, బాలయ్య పాల్గొన్నారు.


హెచ్‌ఎంఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న రియాజ్ అహ్మద్

ఇంటర్వ్యూ



కార్మిక సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్నాం...

యాదగిరి సత్తయ్య, సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు

ప్ర: గత గుర్తింపు ఎన్నికల్లో ఆర్‌జీ-1, 2 ఏరియాల్లో గెలిచిన మీ యూనియన్ ఏం సాధించింది?

జ: భూగర్భ గనుల్లోని పని స్థలాలను పరిశీలించి మరింత అనుకూలంగా పని చేసేలా కృషి చేశాం. మంచినీటి వసతి, వెంటిలేషన్ సౌకర్యం కల్పించాం. ప్రమోషన్ పాలసీ, క్వార్టర్ల కౌన్సిలింగ్‌లో మార్పులు తీసుకువచ్చాం. యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు పదోన్నతులు కల్పించాం. మెరుగైన వైద్యం అందేలా కృషి చేశాం.

ప్ర: గుర్తింపు ఎన్నికలకు ఎలా సిద్ధం అవుతున్నారు?

జ: గనులపై గేట్ మీటింగ్‌లు నిర్వహిస్తూ ప్రతి కార్మికుని దగ్గరకు వెళ్లి విజ్ఞప్తి చేస్తున్నాం. సాధించిన హక్కులు, గుర్తింపు అవకాశం ఇస్తే సాధించబోయే హక్కులను వివరిస్తా.

ప్ర: ఏయే హామీలతో ఓట్లు అడుగుతారు?

జ: పారామెడికల్, మైనింగ్ స్టాఫ్‌కు మెరుగైన క్యాడర్ స్కీమ్, సొంత ఇంటి కల నెరవేరుస్తాం. జనరల్ మజ్దూర్ డిసిగ్నేషన్ మార్చి జేబీసీసీఐ నామ్స్ ప్రకారం గౌరవప్రదమైన వర్క్‌మెన్ డిసిగ్నేషన్ ఇప్పిస్తాం. స్మార్ట్ కార్డు ద్వారా వైద్య సేవలు, కార్మికుల తల్లిదండ్రులకు రెఫరల్ వైద్యం తదితర హక్కులతో పాటు మరిన్ని సాధిస్తాం.

-గోదావరిఖని

నాయీబ్రాహ్మణులకు సీఎం కేసీఆర్ సహకారం అందించాలి

అంతర్గాం: తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తారనే నమ్మకం ఉందని సంఘం జిల్లా అధ్యక్షుడు మండల వెంకటేశం అన్నారు. ఆదివారం రామగుండం పట్టణ ఏ పవర్ హౌస్ చమన్‌లో జరిగిన పట్టణం, అంతర్గాం మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు.

నాయీ బ్రాహ్మణులకు వృత్తిపరమైన ఇబ్బందులను తొలగించడంతో పాటు వడ్డీ లేని రుణాలను బ్యాంకు ద్వారా అందించి ఆదుకోవాలని వెంకటేశం కోరారు. అంతర్గాం మండల అధ్యక్షుడు కొదురుపాక దేవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు చెరుకు పోషం, ఎన్ అంజయ్య, సమ్మెట తిరుపతి, చిలువేరి తిరుపతి పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో నూతన రేట్లతో కూడిన పత్రంతో పాటు పట్టణ కన్వీనర్‌గా సమ్మెట తిరుపతి, జాయింట్ కన్వీనర్‌గా చిలువేరి తిరుపతిలను నమ్మించినట్టుగా జిల్లా నాయకులు ప్రకటించారు.


సమావేశంలో పాల్గొన్న నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు

ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణ పనుల్లో ప్రమాదం

కోల్‌సిటీ: ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణ పనుల్లో శనివారం రాత్రి ప్రమాదం జరిగింది. శనివారం రాత్రి అమ్మోనియా ప్లాంట్ నిర్మాణంపై నుంచి పడి జితేందర్ పాశ్వాన్ అనే కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్మోనియా ప్లాంట్ నిర్మాణంలో పని చేస్తుండగా పట్టుజారి కిందపడిపోవడంతో జితేందర్ పాశ్వాన్ తలకు గాయాలయ్యాయి. అతన్ని గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణంలో కాంట్రాక్టర్లు రక్షణ చర్యలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని సంఘాలు కార్మిక సంఘాలు మండిపడ్డాయి.


గాయపడ్డ జితేందర్‌పాశ్వాన్

ప్రతి ఒక్కరూ అవయవదానం చేయడానికి ముందుకు రావాలి


సమావేశంలో పాల్గొన్న స్థానికులు

కళ్యాణ్‌నగర్: ప్రతి ఒక్కరూ నేత్ర, అవయవదానం చేయడానికి ముందుకు రావాలని లయన్స్ క్లబ్ లెజెండ్ అధ్యక్షుడు పొన్నం విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా గోదావరిఖని లక్ష్మీనగర్‌లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవదాన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లె సతీష్ అనే వ్యక్తి నేత్రదానం చేయడానికి ముందుకువచ్చాడు. ఈ కార్యక్రమంలో ఎల్ రాజయ్య, టీ శ్రావణ్‌కుమార్, కొక్కుల సత్యనారాయణ, పొన్నం లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆశ్రమాలకు మహిళల చేయూత

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని పట్టణంలోని 26వ డివిజనల్‌లో మహిళలు ఆశ్రమాలకు చేయూతనిచ్చారు. కాలనీలోని మహిళలంతా తమకు అవసరం లేని వస్తువులను, బట్టలను పోగు చేశారు. ఆదివారం 'మేము - మీ కోసం' సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని అమ్మపరివార్, ఆదరణ, అమ్మ వృద్ధుల ఆశ్రమం, అప్పమిత్ర పిల్లల ఆశ్రమం, నీడ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు ఆట వస్తువులు, స్కూల్ బ్యాగ్స్, బట్టలతో పాటు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోమారపు లావణ్య, కో ఆప్షన్ సభ్యురాలు జంగంపల్లి సరోజన, సంస్థ నిర్వాహకులు ఆడెపు కవిత, అపర్ణ, లయన్స్‌క్లబ్ ఆఫ్ లెజెండ్స్ అధ్యక్షుడు పొన్నం విజయ్‌కుమార్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు శంకర్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంత

● ఆందోళనలో ప్రయాణికులు

● పట్టించుకోని అధికారులు



ఇప్పలపల్లి రోడ్డు పక్కన చెట్లతో నిండి ఉన్న గుంత

కాల్వశ్రీరాంపూర్ : రహదారి పక్కన గుంత అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఈ గుంత రోడ్డుకు ఆనుకొని ఉండటంతో ఏ ప్రమాదం ముంచుకస్తుందోనని స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. కాల్వశ్రీరాంపూర్ గ్రామపరిధిలోని ఇప్పలపల్లి నుంచి జమ్మికుంటకు వెళ్లే దారిలో ఇప్పలపల్లె ఊరి చివరి రహదారి పక్కన పెద్ద గుంత ఉన్నది. మిషన్ భగీరథ పనులు సందర్భంగా ఇటీవల రహదారి పక్కన పెద్దగుంత తీసిన సంబంధిత కాంట్రాక్టర్ పైపులైన్ వేసి ఆ గుంతను నామమాత్రంగానే పూడ్చివేసి వదిలేశారు. దీంతో రహదారికి ఆనుకొని ఉన్న పెద్ద గుంత కారణంగా ఏ సమయాన ఏ ప్రమాదం ముంచుకస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాల్వశ్రీరాంపూర్ నుంచి ఇప్పలపల్లి ద్వారా జమ్మికుంటకు బస్సులతోపాటు ప్రతి రోజు వందలాది ప్రైవేటు వాహనాలు నడుస్తుంటాయి. దీంతోపాటు పెద్దపల్లి నుంచి వరంగల్‌కు వెళ్లే లారీలతోపాటు పలు వాహనాలు కాల్వశ్రీరాంపూర్, ఇప్పలపల్లి మీదుగా పోతుంటాయి. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ దారిలో రహదారిని ఆనుకుని పెద్దగుంత ఉండటం వలన వాహనదారులు గమనించకుంటే ఈ గుంతలో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదముంది. ఈ గుంతను పూర్తిగా పడ్చాల్సిన మిషన్ భగీరథ కాంట్రాక్టర్ నామమాత్రంగా పూడ్చడంతో ఈ గుంత సుమారు రహదారి పక్కన 10 మీటర్ల మేర ఏర్పడింది. గుంతపై చెట్లు పెరగడంతో స్పష్టంగా కనిపించడం లేదు. ఈ విషయంపై సంబంధిత అర్‌అండ్‌బీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఇరుకుగా ఉంది. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే వాహనదారులు ఈ గుంతను గమనించకుంటే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశముంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి ఆనుకొని ఉన్న గుంతను పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

గుంత పూడ్చాలి

- అల్లం రాజయ్య, ఇప్పలపల్లి



రోడ్డును ఆనుకొని ఉన్న ఈ గుంతను పూడ్చకుంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రోడ్డు మూలమలుపు వద్ద ఉన్న ఈ గుంతను మిషన్ భగీరథలో తవ్వడం జరిగింది. సంబంధిత కాంట్రాక్టర్ గుంతను పూడ్చాల్సి ఉన్నా పట్టించుకోలేదు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి గుంతను పూడ్చాలి

అధికారులు స్పందించాలి

- జనగామ రవి, కాల్వశ్రీరాంపూర్



రహదారి పక్కన పెద్ద గుంత ఉన్న కారణంగా వచ్చిపోయే వాహనాలు అదుపు తప్పే ప్రమాదముంది. ఈ గుంతను మిషన్ భగీరథ కాంట్రాక్టర్ పూడ్చకుండా మధ్యలో వదిలేశాడు. ప్రమాదం జరుగక ముందే అధికారులు స్పందించి గుంతను పూడ్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రేపు ధర్మారం మండల సమావేశం

ధర్మారం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రప్రకాష్ తెలిపారు. ఎంపీపీ పాక మల్లీశ్వరీ అధ్యక్షతన జరిగే సమావేశానికి ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.

రైల్వే సమాచారం

● పెద్దపల్లి బల్లార్షా వైపు

దక్షిణ్ ఎక్స్‌ప్రెస్	ఉదయం	2.22 గంటలు
రామగిరి ప్యాసింజర్	ఉదయం	6.16 గంటలు
మానేరు పుష్‌పుల్	ఉదయం	8.30 గంటలు
ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్	ఉదయం	11.30 గంటలు
కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్	ఉదయం	11.35 గంటలు
పాట్నా సూపర్‌ఫాస్ట్	మధ్యాహ్నం	12.55 గంటలు
లోకమ్యాన తిలక్(ప్రతిశనివారం)	సాయంత్ర	06.32గంటలు
ఏపీ ఎక్స్‌ప్రెస్	సాయంత్రం	06.11గంటలు
అండమాన్ (ఆది, బుధ, గురు)	రాత్రి	06.55 గంటలు
లక్నో సూపర్‌ఫాస్ట్ (మంగళ, శని)	రాత్రి	06.55 గంటలు
భాగ్యనగర్ ప్యాసింజర్	రాత్రి	07.00 గంటలు
విజయవాడ-పెద్దపల్లి ప్యాసింజర్ (మంగళ, శుక్ర)	రాత్రి	07.30 గంటలు
జగిత్యాల-పెద్దపల్లి ప్యాసింజర్ (మంగళ, శుక్ర)	రాత్రి	10.00 గంటలు
అజ్ని(నాగపూర్)ప్యాసింజర్	రాత్రి	10.35 గంటలు

● పెద్దపల్లి కాజీపేట్ వైపు:

భాగ్యనగర్ ప్యాసింజర్	ఉదయం	5.40 గంటలు
అజ్ని(నాగపూర్)ప్యాసింజర్	ఉదయం	7.40 గంటలు
విజయవాడ పుష్‌పుల్ (బుధ, శని)	ఉదయం	8.00 గంటలు
ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్	మధ్యాహ్నం	12.05గంటలు
లోకమ్యాన తిలక్(శనివారం)	మధ్యాహ్నం	12.50గంటలు
సింగరేణి ప్యాసింజర్	మధ్యాహ్నం	01.55గంటలు
కాగజ్‌నగర్ ప్యాసింజర్	మధ్యాహ్నం	03.55గంటలు
లక్నో సూపర్‌ఫాస్ట్ (మంగళ, శుక్ర)	సాయంత్రం	04.51గంటలు
అండమాన్ (ఆది, సోమ, గురు)	సాయంత్రం	04.52గంటలు
రామగిరి ప్యాసింజర్	సాయంత్రం	05.20గంటలు
ఏపీ ఎక్స్‌ప్రెస్	సాయంత్రం	06.54గంటలు
పాట్నా సూఫర్‌ఫాస్ట్	రాత్రి	05.57 గంటలు
తిరుపతి సూపర్‌ఫాస్ట్ (గురు,ఆది)	రాత్రి	08.05 గంటలు
దక్షిణ్ ఎక్స్‌ప్రెస్	రాత్రి	11.55 గంటలు

● పెద్దపల్లి కరీంనగర్ వైపు:

తిరుపతి ఎక్స్‌ప్రెస్ (ఆది, గురువారం)	ఉదయం	9.45గంటల
పుష్‌పుల్	మధ్యాహ్నం	1.40గంటల
పుష్‌పుల్ (మంగళ, శుక్రవారం) (జగిత్యాల వయా లింగపేట్)	రాత్రి	7.40 గంటలకు

ఇంటర్వ్యూ



పత్తిలో ఎండు తెగుళ్లపై అప్రమంతంగా ఉండాలి

కమలాకర్, ఏవో, కాల్వశ్రీరాంపూర్

పత్తిలో ఎండు తెగుళ్లపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

పత్తిలో ఎండు తెగుళ్ల నివారణకు గ్లైటాక్స్ లీటర్ నీటికి 3 గ్రాములు కలిపి మొక్క మొదళ్లలో పోయాలి. లేదా కార్బన్ డోజన్ ప్లస్ మాంకోజిబ్ కలిపి శిలింద్ర నాశన మందుతో మొక్క మొదళ్లలో పోయాలి. మొక్కల పెరుగుదలకు పైపైన 19:19:19 ఎరువును నీటిలో కలిపి ఎకరానికి 2 కిలోల చొప్పున పిచికారి చేయాలి.

వరిలో కాండం తొలుచు పురుగు నివారణ ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్బన్ పిరాక్ త్రీజీ గుళికలు ఎకరానికి 8 కిలోలు వేయాలి.

రైతుల సమగ్ర సర్వే పూర్తి అయిందా?

రైతుల సమగ్ర సరేను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతున్నది. మండలంలో 24,650 ఎకరాల భూమిని సర్వే చేసి 9,078 మంది రైతులను నమోదు చేశాం.

- కాల్వశ్రీరాంపూర్

సినిమా గైడ్

సంగీత -అర్జున్‌రెడ్డి

శ్రీనివాస- లై

రెవెన్యూ కార్యాలయంలో ప్రక్షాళనకు కసరత్తు

ఎలిగేడు : ఎలిగేడు రెవెన్యూ కార్యాలయంలో ప్రక్షాళనకు ఉన్నతాధికారులు దృష్టిసారించారు. భూ సమస్యల పరిష్కారం, ఆన్‌లైన్ విధానం, సర్టిఫికెట్ల జారీ చేయడంలో అధికారుల మాముళ్ల వ్యవహారం తదితర ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో అధికారుల్లో సమన్వయం కొరబడి ఎవరిదారీ వారిదే అన్నట్లుగా వ్యవహరించి ఒకరిపై ఒకరికి నమ్మకం లేని పరిస్థితి నెలకొంది. అధికారుల తీరుపై గతంలో గ్రామాల రైతులు, ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన దాఖలాలు ఉన్నాయి. దీంతో నెల రోజుల క్రితం ఉప తహసీల్దార్‌గా పని చేసిన రాజనరేందర్ బదిలీపై మంథనికి వెళ్లగా, వారం రోజుల క్రితం తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన నాగరాజమ్మ పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా బదిలీపై వెళ్లారు. అంతేకాకుండా అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల ఆర్ఐగా పనిచేస్తున్న అమ్జద్ తన బదిలీకోసం ప్రయత్నాలు చేశారు. ధర్మారంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సురేష్‌ను పూర్తిస్థాయి తహసీల్దార్‌గా ఎలిగేడుకు బదిలీ చేశారు. కాగా వారం రోజులుగా ఆన్‌లైన్ విధానాలను వేగవంతం చేసి సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారిస్తుండటంతో అందరిలో ఆశలు చిగురిస్తున్నాయి.

అవినీతికి ఆస్కారం లేదు

- సురేష్, తహసీల్దార్

అధికారులను, సిబ్బందిని సమన్వయపరుస్తూ అవినీతికి తావులేకుండా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను ఇప్పటికే అందరిలో సమూల మార్పులు తీసుకువచ్చాను. రైతులు, ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం మధ్య దళారులను ఆశ్రయించవద్దు. ఎవరైనా నేరుగా తమ పనుల కోసం సంప్రదిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. ప్రజాప్రతినిధులు, సిబ్బంది సహకారం అందించి పేరు తీసుకురావాలి.

గణనాథులకు ప్రత్యేక పూజలు

ఎలిగేడు : మండలంలోని ధూళికట్టలో ఆదివారం జడ్పీటీసీ పడాల తారపర్యరాములు గౌడ్ కుటుంబ సభ్యులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండ్లు, నెయ్యి, పాలు, స్వీట్లు అప్పగించి మొక్కులు చెల్లించుకున్నారు. మండల అభివృద్ధిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు, ఎంపీ బాల్క సుమన్ సహకారంతో ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

కాల్వశ్రీరాంపూర్‌లో...

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలోని ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. సూదుల పోచాలు అన్నదానం చేశారు.ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, సర్పంచ్ మాదాసి సతీష్, ఎంపీటీసీ మొండయ్య, నిర్వాహకులు ఒడ్నాల శ్రీనివాస్, ఆడెపు రాజు పాల్గొన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లి రూరల్: మండలంలోని అన్నపేటలో ఆదివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గణనాథుని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు.



పెద్దాపూర్‌లో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

జిల్లాలోని పలు మండలాల్లో ఆయన వినాయకులను దర్శించి ఆన్నదానలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మందల సత్యనారాయణరెడ్డి, బండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం డాక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గణేష్ యూత్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ మండపంలో పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఎంపీపీ పల్లె అంజమ్మ, రాములుగౌడ్, కంకణాల జ్యోతిబసు, తీగెల అశోక్‌గౌడ్, యూత్ సభ్యులు మహేశ్, నరేష్, సాగర్, ప్రతాప్, సాయి, సురేష్, రఘు, శ్రీను, అనిల్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్ : పూసాల గ్రామపరిధిలోని శాస్త్రీనగర్‌లోని అంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం మాజీ సర్పంచ్ సాయిరి పద్మ మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు ప్రారంభించారు. అంతకుముందు గణేషుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పూసాలలో గణేష్ భక్తమండలి వారు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న టీటీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తానిపర్తి తిరుపతిరావు విజేతలకు



ఎలిగేడులో పూజలో పాల్గొన్న జడ్పీటీసీ కుటుంబ సభ్యులు

బహుమతులు అందించారు. ఎస్‌ఐ రాజు, ఎంపీటీసీ బుర్ర మౌనిక, శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుర్రాల శ్రీనివాస్, ఫౌండేషన్ బాధ్యులు కాసర్ల మధుసూదన్‌రెడ్డి, ఆకరి రాజేశం, మధు, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల : మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో ఆదివారం గణనాథుని వద్ద టీడీపీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు పూజలు నిర్వహించారు. ఉపసర్పంచ్ పూలుగు సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పుప్పాల శంకర్, మాజీ సర్పంచ్ పోచాలు, వేల్పుల మల్లయ్య, పెద్దిరెడ్డి కుమార్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

'కాళేశ్వరం' పై ప్రజాభిప్రాయ సేకరణ డ్రామా

● దమ్ముంటే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు రావాలి ● జడ్పీ సమావేశంలో మెడికల్ కళాశాలపై తీర్మాణం చేయాలి
● టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్


సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్ : కాళేశ్వరం ప్రాజెక్టు శంఖుస్థాపన చేసి 17 నెలలు గడిచిన తరువాత ప్రజాభిప్రాయ సేకరణ ఏ విధంగా చేస్తారని, ప్రజలను మబ్యపెట్టడానికి సీఎం కేసీఆర్ డ్రామా చేస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఆయన ఆదివారం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పర్యావరణ అనుమతులు లేకుండా భూసేకరణ, ప్రాజెక్టు పనులు ఏ విధంగా ప్రారంభించారని ప్రశ్నించారు. ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసి రెండేళ్లు గడుస్తున్నా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండేళ్లలో నీరందిస్తానని చెప్పిన కేసీఆర్ 2016 మే 1న శంఖుస్థాపన చేసి ఆగస్టు 24న మహారాష్ట్రతో ఒప్పందం చేసుకున్నాడని, ఆగస్టు 26న మంత్రి హరీష్‌రావు అధికారులతో సమీక్ష జరిపి వచ్చే ఏడాది నీరిస్తామని చెప్పారని, ఇదంతా జరిగిన ఏడాదిన్నర తరువాత పర్యావరణ అనుమతులంటున్నారని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమంటూ సీఎం, మంత్రి హరీష్‌రావులు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్సారెస్పీ, ఎల్‌ఎండి, వరదకాలువ, ఎల్లంపల్లి సాగునీటి ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే నిర్మించారనే విషయాన్ని మరిచిపోకూడదన్నారు. వరద కాలువలో మిగిలిపోయిన కొద్దిపాటి పనులను చేస్తూ విస్తృత ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మంత్రి హరీష్‌రావు అబద్దాల బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ కాంగ్రెస్‌పార్టీపై అబద్దాలను ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇరిగేషన్ శాఖకు కేటాయించిన నిధులు, చేసిన పనులు, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడేళ్లలో చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2013 భూసేకరణ చట్టం అమలు చేయటంలేదని బాధిత రైతులు కోర్టుకు వెళితే కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయటం ఏమిటని ప్రశ్నించారు. జీఎస్టీతో అన్యాయం జరుగుతుందని కోర్టుకు వెళతామని చెప్పిన కేసీఆర్ అదే విధంగా పరిహారం చెల్లింపులో తమకు అన్యాయం జరుగుతుందని కోర్టుకు వెళ్లిన రైతులను ఎలా తప్పుపడుతున్నారని అన్నారు. మేడిగడ్డ-తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గించి తెలంగాణ ప్రజల పరువును మహారాష్ట్రకు తాకట్టు పెట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుందని విమర్శించారు. కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కరీంనగర్ జెడ్పీ సమావేశంలో సభ్యులు తీర్మాణం చేయాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జడ్పీలో ఉన్న అన్ని రాజకీయ పక్షాల జడ్పీటీసీ, ఎంపీపీ, ఇతన సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమకు లేఖను పంపిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒక వేళ కరీంనగర్‌లో వైద్య కళాశాల అవసరంలేదనుకుంటే ఆ మేరకే తీర్మాణం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మేయర్ డి శంకర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల ప్రకాశ్, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు దిండిగాల మధు, మాజీ కార్పొరేటర్‌లు చాడగొండ బుచ్చిరెడ్డి, సరిళ్ల ప్రసాద్, యువజన కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిశేఖర్, ఎలగందుల మునీందర్, పొన్నం సత్యనారాయణ, పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఈఎన్‌సీ అనిల్ కుమార్

తిమ్మాపూర్: మధ్యమానేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతం ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టుల ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ కరీంనగర్(ఈఎన్‌సీ) అనిల్ కుమార్ తెలిపారు. వాతావరణశాఖ హెచ్చరికల ప్రకారం రాబోయే రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ మానేరు ప్రాజెక్టు సామర్థ్యం 2.2 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.33 టీఎంసీ నీటి నిల్వ ఉందన్నారు. ఇన్‌ఫ్లో ప్రస్తుతం 1058 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో ప్రస్తుతం ఏమీ లేదన్నారు. రాబోయే రోజుల్లో భారీ వర్షాల కారణంగా నీటి ప్రవాహక ప్రాంతాల నుంచి భారీగా ఎగువ మానేరు ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో ఉన్నదన్నారు. దీని వల్ల ఎగువ మానేరు నిండిన వెంటనే మధ్య మానేరు రిజర్వాయరులోకి నీరు వచ్చే అవకాశముందన్నారు. కాబట్టి మిడ్ మానేరు కింది పరివాహన ప్రాంతాల్లోని ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

30, 31 తేదీల్లో ఉమ్మడి జిల్లాస్థాయి ఏకలవ్య కబడ్డీ క్రీడలు

కరీంనగర్ స్పోర్ట్స్: తెలంగాణ ఎరుకల యువజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 తేదీల్లో ఉమ్మడి జిల్లాస్థాయి ఏకలవ్య కబడ్డీ క్రడలను నిర్వహించనున్నామని ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి తెలిపారు. జిల్లా కేంద్రంలోని శాతవాహన ఇనిస్టిట్యూట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం జిల్లాస్థాయి ఎరుకల విద్యార్థి సంఘం సమావేశం నిర్వహించారు. ఏకలవ్య కబడ్డీ క్రీడలను కేవలం ఎరుకల కులస్తుల కోసం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న కబడ్డీ జట్లు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆసక్తిగల వారు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. పోటీల్లో ప్రథమ స్థానానికి 20 వేలు షీల్డు, ద్వితీయ స్థానానికి 10 వేలు షీల్డు, తృతీయ స్థానానికి 5 వేలు నగదు బహుమతులు ఇవ్వనున్నామని తెలిపారు. సమావేశంలో విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బిజిలి తిరుపతి, రాష్ట్రసహాయ కార్యదర్శులు ఉండాడి సాగర్, సమ్ములు, అంజనిప్రసాద్, మొగిలి సమ్మయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శేఖర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాజేందర్, అంజయ్య, కనకయ్య, పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్‌కు వరద నీరు

● ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు ● ప్రాజెక్ట్‌లోకి 26 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
● 1 టీఎంసీ పెరిగిన నీటిమట్టం ● ఎస్సారెస్పీ నీటిమట్టం 27.738 టీఎంసీలు


శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : శ్రీరాంసాగర్‌కు మళ్లీ వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల ప్రాజెక్ట్‌లోకి ఆదివారం 26 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రావడంతో ఒక్క రోజే ఒక టీఎంసీ నీటిమట్టం పెరిగింది. మహారాష్ట్ర ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల బాలెగావ్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో ఆదివారం ప్రాజెక్ట్‌లోకి వరద నీరు వచ్చింది. ఆదివారం ఉదయం శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం 26.814 టీఎంసీ(1068.90 అడుగులు)లు ఉండగా, మధ్యాహ్నం 1 గంట వరకు 25,645 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. మూడు గంటల వరకు 26,375 క్యూసెక్కులకు పెరిగింది.

దీంతో ప్రాజెక్ట్‌లోకి ఈ ఒక్క రోజే ఒక్క టీఎంసీ నీరు వచ్చిందని అధికారులు పేర్కొంటున్నారు. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, ఆదివారం సాయంత్రం నాటికి 27.738 టీఎంసీ(1069.40 అడుగులు)లకు చేరుకుంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 37.379 టీఎంసీ(1074 అడుగులు)లుగా ఉంది.

అవినీతి అధికారితో రాజీపడలేకే శ్రీకాంత్ ఆత్మహత్య

● మరణవాంగ్మూలం కూడా పట్టించుకోరా? ● సీఎల్పీ ఉప నేత జీవన్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

వెల్గటూర్: అవినీతి అధికారితో రాజీ పడలేకే దేవీ శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పంచాయితీ యువ ఇంజనీర్ దేవి శ్రీకాంత్ మృతికి కారణమైన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఎండపెల్లిలో శ్రీకాంత్ కుటుంబీకులను జీవన్‌రెడ్డితో పాటు జడ్పీ మాజీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి పరామర్శించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి పెరుగుతోందన్నారు. శ్రీకాంత్ మృతి ప్రభుత్వ అవినీతికి, ఉన్నతాధికారుల నియంతృత్వ ధోరణికి అద్దం పడుతోందన్నారు. నిర్మల్ డివిజన్ పంచాయితీరాజ్ ఈఈ రఘు వీరారెడ్డి వేధింపులకు తలొగ్గలేకనే యువ ఇంజనీర్ శ్రీకాంత్ ఆత్మహత్య చేసుకో వడం దురదృష్టకరమన్నారు. ఈఈ రఘువీరారెడ్డి వేధింపులు భరించలేకనే ఆత్మహత్య చేసుకుంటున్నాని మరణ వాంగ్మూలం (సూసైడ్‌నోట్) రాసినా పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు అధికారిపై ఇప్పటి వరకు చర్యలు చేపట్టక పోవడం ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం అని ఎద్దేవా వేశారు. ఈఈ రఘువీరారెడ్డి పరారీలో ఉన్నాడని అతనిని పట్టుకోడానికి రెండు స్పెషల్ పార్టీలు ఏర్పాటు చేశామని ఎస్పీ అనడం విడ్డూరంగా ఉందన్నారు. పంచాయితీరాజ్ శాఖ మంత్రి, ఇంజనీర్ ఇన్ చీఫ్ దీనికి పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం శ్రీకాంత్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు అతడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శంకర్, మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చుక్క శంకర్‌రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, నాయకులు జితేంధర్ రెడ్డి, శ్రీను, సంజీవ్‌రెడ్డి, సతీష్, మురళి పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కివస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రతి కార్యకర్త కృషి చేస్తే విజయం మనదే

●బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

పెద్దపల్లి టౌన్ : రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కృషి చేస్తే విజయం మనదేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంబీ గార్డెన్లో ఆదివారం ఏర్పాటు చేసిన చేరికల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోదీ పాలన చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సాహసోపేత సంస్కరణలు తీసుకువస్తున్నారన్నారు. బీజేపీలో సామాన్య కార్యకర్తకు కూడా అరుదైన గౌరవం లభిస్తుందనడం దేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలే నిదర్శనమన్నారు. అమిత్‌షా ఆలోచనలతో రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీతో పొత్తులు పెట్టుకోకుండా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. అలాగే మన నియోజవర్గంలో జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడి వలే కృషి చేయాలని సూచించారు. అనంతరం సీఐటీయూ నాయకులు ముత్యంరావు ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు కమాన్ నుంచి బైక్ ర్యాలీగా ఫంక్షన్‌హాల్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాసర్ల జనార్దన్ రెడ్డి, పిన్నింటి రాజు, పల్లె సదానందం, శిలివేరి ఓదెలు, ఎల్లంపల్లి శ్రీనివాస్, జంగ శ్రీనివాస్, వహీం, శివంగారి సతీష్, అక్కెపెల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ పోరాటంతోనే ఏకీకృత సర్వీస్‌కు మార్గం

● కేంద్ర ప్రభుత్వం తీసుకున్న డిటెన్షన్ విధానాన్ని సమర్థిస్తాం
● సీసీఈ విధానాన్ని రద్దు చేయాలి
● పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్న కేశవరెడ్డి

పెద్దపల్లి కల్చరల్ : సుదీర్ఘకాలంగా ఏకీకృత సర్వీస్ రూల్స్ కోసం పోరాటం చేయడం ద్వారానే మార్గం సుగమం అయిందని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటి డిగ్రీ సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన పీఆర్‌టీయూ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు గల ప్రత్యేక అధికారులకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల వల్ల 1998లో 505, 538 జీవోలు, 2005లో 95, 96 జీవోల ద్వారా ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించినప్పటికీ అవి తాత్కాలిక ఉపశమనంగా మిగిలి పోయాయన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులు లోకల్ క్యాడర్‌గా ఆర్గనైజ్ చేయబడ్డారని, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులు లోకల్ క్యాడర్‌గా ఆర్గనైజ్ చేయబడలేదని అందువల్ల ఆరెండింటిని కలపడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు కూడా లోకల్ క్యాడర్‌గా ఆర్గనైజ్ చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు ఇవ్వడంతో దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివక్ష అంతమైందన్నారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉన్న సౌకర్యాలు కల్పించాలన్నారు. సర్వీస్ వారికి 010 ద్వారా వేతనాలు చెల్లించి హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వేసవి సెలవుల్లో మధ్యాహ్న భోజన పథకంలో పని చేసిన ఉపాధ్యాయులకు ఈఎల్ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గీతాబక్కల్ కమిటీ సీసీఈ విధానాన్ని లోతుగా పరిశీలించడం జరిగిందన్నారు. 17 రాష్ట్రాలు సీసీఈ విధానాన్ని రద్దు చేసుకుంటున్నాయని, కనుక మన రాష్ట్రంలో కూడా ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బదుల మూత, హేతుబద్ధీకరణను మానుకోవాలని, కేజీబీవీల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, ప్రధాన పత్రిక సంపాదకులు పర్వతి సత్యనారాయణ, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీకాంతరావు, నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు రామస్వామి, నర్సయ్య, ప్రభాకర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి సురేష్, సదాశివ్, రవినందన్, ఎన్నికల అధికారి పింగళి రాంరెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట రామరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌గుప్తా, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షునిగా కర్రు సురేష్



సురేష్



నాగేశ్వర్‌రావు

పెద్దపల్లి కల్చరల్: పీఆర్‌టీయూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కర్రు సురేష్, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర్‌రావును ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటి బీఈడీ సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఎన్నికలు ఆద్యంతం ఉత్కంఠాన్ని కలిగించాయి. జిల్లాలోని 110 మంది సభ్యులు తమ ఓటును వినియోగించుకోగా కర్రు సురేష్ తమ సమీప అభ్యర్థి అయిన కానుగంటి శ్రీనివాస్‌పై ఆరు ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు తమ సమీప అభ్యర్థి ప్రతాపరెడ్డిపై 8 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. అసోసియేట్ అధ్యక్షులు నరేందర్, ఆకుల రాజన్న, మహిళా అసోసియేట్ అధ్యక్షులు షహనాజ్, ఉపాధ్యక్షులు రాజేందర్, అనంతరెడ్డి, జొన్నల రవీందర్, మాధవ రెడ్డి, రాజేశ్వర్‌రావు, మహిళా ఉపాధ్యక్షులు రామలక్ష్మి, కార్యదర్శులు రామకృష్ణ, తిరుపతి, దాసరి రఘు, సత్యనారాయణ, కట్కూరి చంద్రశేఖర్, మహిళా కార్యదర్శిగా ఉమాదేవిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా వెంకట రామరాజు, ఎన్నికల అధికారిగా పింగళి రాంరెడ్డి, జగన్‌మోహన్ వ్యవహరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశరెడ్డి, సత్యనారాయణ, నరహరి లక్ష్మారెడ్డి, రామస్వామి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దంపేట గుట్టపై 60వేల మొక్కలు నాటుతాం



గుంతలను పరిశీలిస్తున్న ఎంపీపీ

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని పెద్దంపేట గుట్టపై 60వేల మొక్కలు నాటనున్నట్లు ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ తెలిపారు. ఆదివారం గుట్టపైన మొక్కలు పెట్టేందుకు తీసిన గుంతలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా మండలంలో లక్షలాది మొక్కలు పెట్టడం జరిగిందన్నారు. ఈ గుట్టపై మొక్కలు పెట్టి పర్యావరణాన్ని కాపాడుతామన్నారు. హరితహారం కార్యక్రమన్ని విజయవంతం చేసేందుకు మండల వ్యాప్తంగా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీపీ వెంట సర్పంచులు అటికం శంకర్‌గౌడ్, మాదాసి సతీష్ తదితర నాయకులు ఉన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫొటో గ్రాఫర్లకు సన్మానం



ఫొటోగ్రఫర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పెద్దపల్లి కల్చరల్: పెద్దపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పత్రికారంగంలో కృషి చేస్తున్న ఐదుగురు ఫొటోగ్రాఫర్లను ఆదివారం సన్మానించారు. స్థానిక శ్రీనివాస నర్సింగ్‌హోంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏబీఎన్, ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ రంజిత్, సాక్షి ఫొటోగ్రాఫర్ సతీష్, సిటీచానల్ కెమెరామెన్ సుధాకర్, రామకృష్ణ, తాజోద్దీన్‌ను సత్కరించారు. లైన్స్‌క్లబ్ డిస్ట్రిక్ రెండో ఉప గవర్నర్ డాక్టర్ విజయ, జోన్ చైర్మన్ కావేటి రాజగోపాల్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు త్రినాథ్‌కుమార్, సంద మొగిలి, మహేశ్, రాజమల్లు, కిరణ్‌కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో ఎస్ఐ పూజలు



ఎస్ఐకి జ్ఞాపికను అందజేస్తున్న సిబ్బంది

ఓదెల : మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం పొత్కపల్లి ఎస్ఐ ఓంకార్ పూజలు నిర్వహించారు. ఆలయంలో తన కుటుంబ సభ్యుల పేరుతో అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయ సిబ్బంది ఎస్ఐని సన్మానించి ఆలయ జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకోండి



వివరాలు తెలుసుకుంటున్న ఎంపీపీ సారయ్య

ఓదెల :గ్రామాల్లో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న నిరుపేదలుంటే యువకులు తమకు తోచిన విధంగా వారిని ఆదుకోవాలని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్ అన్నారు. మండలంలోని కొలనూర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన మాటూరి లలిత కుటుంబానికి ఆదివారం ఎంపీపీ పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పక్క వ్యక్తికి ఇబ్బందులు ఉంటే ప్రతీ ఒక్కరు స్పందించి ఆదుకునే వారని, ప్రస్తుత సాంకేతిక రంగంలో అలాంటి ఆదరణ కరువైందన్నారు. ప్రతి ఒక్కరు సాటి కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

ఘనంగా వినాయకుడి నిమజ్జనం

ధర్మారం : మండలంలోని మేడారంలో నిర్మాణమవుతున్న రిజర్వాయర్ క్యాంపు ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహాన్ని ఆదివారం క్యాంపు సిబ్బంది మేడారం చెరువులో నిమజ్జనం చేశారు. క్యాంపు ఆవరణలో మూడు రోజుల పాటు గణేషుడికి సిబ్బంది ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయకుడిని బ్యాండ్ వాయిద్యాలతో ఊరేగించారు. మార్గ మధ్యలో వారి సంప్రదాయం ప్రకారం ఉట్టి కొట్టారు. తర్వాత చెరువులో నిమజ్జనం చేశారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	105.00	108.00
విత్‌స్కిన్	146.00	146.00
స్కిన్‌లెస్	170.00	176.00
బోన్‌లెస్	350.00	360.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.


ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!



'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.



- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :

1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి




సాయిదుర్గను అభినందిస్తున్న ఎంపీ. కవిత

ఆటల్లో ఆణిముత్యాలు

- రాష్ట్ర, జాతీయ స్థాయిలో విద్యార్థినుల ప్రతిభ
- కిక్‌బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో రాణింపు
- ప్రోత్సాహమందిస్తే మరిన్ని పతకాలు


బంగారు పతకంతో బీర్‌పూర్ సుప్రియ

సారంగాపూర్: ఇద్దరు ఇద్దరే.. బరిలో దిగితే పతకం ఖాయం. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మడ్డి సాయిదుర్గ, బీర్‌పూర్ సుప్రియ పాఠశాల స్థాయి నుంచి క్రీడలపై ఆసక్తి. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వారు వెయింట్ లిఫ్టింగ్, కిక్ బాక్సింగ్ విభాగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ పతకాల పంట పండిస్తున్నారు. కోచింగ్ లేకుండా సొంతగా ప్రాక్టీస్ చేస్తూభేష్ అనిపించుకుంటున్నారు. కోచింగ్ ఇప్పిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తామని పేర్కొంటున్నారు.

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో..

గ్రామానికి చెందిన మడ్డిపద్మ, రాజేశం దంపతుల కుమార్తె సాయిదుర్గ. ఐదేళ్ల క్రితం తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుంచి తల్లి పద్మ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. పాఠశాల స్థాయిలో సాయిదుర్గ ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు జిల్లా స్థాయి పోటీలకు వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఎంపిక చేశారు. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో అనేక పతకాలు సాధించింది. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ విభాగంలో బంగారు పతకం సొంతం చేసుకుంది. మధ్యప్రదేశ్‌లో జరిగిన పోటీల్లోనూ స్వర్ణం గెలుచుకుంది. కర్నాటక, హైదరాబాద్, విజయవాడ, కేరళ, మహారాష్ట్రలో నిర్వ హించిన వెయిట్ లిఫ్టింగ్ విభా గంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఐదు బంగారు, ఒక సిల్వర్ పతకం కైవసం చేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన మరో విద్యార్థిని బీర్‌పూర్ సుప్రియ. తల్లి దండ్రులు విజయ, రాజిరెడ్డి వ్యవసాయం చేస్తారు. సుప్రియ చిన్ననాటి నుంచి ఆటల్లో రాణి స్తుండడం, పాఠశాల స్థాయి పోటీల్లో చురుకుగా పాల్గొనడం గమనించిన ఉపాధ్యాయు లు, తండ్రి రాజిరెడ్డి ప్రోత్సాహ మందించారు. దీంతో వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో పసడి పతకాల పంట పండిస్తోంది. మధ్యప్రదేశ్, పంజాబ్, రంగారెడ్డి, విజయవాడ, కేరళ, మహారాష్ట్ర, కర్నాటకల్లో నిర్వహించిన జాతీయ స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో ఆరు బంగారు, ఒక సిల్వర్ పతకం కైవసం చేసుకుంది. నిజామాబాద్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, విజయ వాడల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఏడు బంగారు, ఒక సిల్వర్ పతకం సొంతం చేసుకుంది.


పతకాలతో సాయిదుర్గ

నిమజ్జనానికి నీరేది...

- మానకొండూర్ చెరువులో నీటిని నింపడానికి ప్రయత్నించని అధికారులు
- ఆందోళనలో భక్తులు

